క్లుప్తంగా

గిరిప్రదక్షిణలో భక్తులకు సౌకర్యాలు

గండేపల్లి: తాళ్లూరుకు చెందిన భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పాలచర్ల నాగేంద్ర అన్నవరంలో సత్యదేవుని గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు శుక్రవారం పలు సౌకర్యాలు కల్పించారు. ప్రదక్షిణ చేసిన భక్తులకు తాగు నీరు, అల్పాహారం, కూల్ డ్రింక్స్ అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ ధర్మ పరిషత్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, తాళ్లూరు మఠాధిపతి పాడుగు ప్రసాదాచార్యులు తదిత రులు నాగేంద్రకు అభినందనలు తెలిపారు.

యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన మండల యూటీఎఫ్ శాఖ నాయకులు

గోకవరం: యూటీఎఫ్ గోకవరం మండలం శాఖ నూతన కార్యవర్గం శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగింది. నూతన కార్యవర్గంలో గౌరవాధ్యక్షుడిగా ఎస్.కుమార్, అధ్యక్షుడిగా ఆర్.హరనాధ్, సహాధ్యక్షులుగా కె.శ్రీనివాస్, ఎంఎస్ సులోచన, ప్రధాన కార్య దర్శిగా పీవీవీఎస్ఆర్ త్రిమూర్తులు, కోశాధికా రిగా టీవీవీఆర్ఎల్ నారాయణరావు, కార్య దర్శులుగా ప్రసాద్, సత్యనారాయణ, బాలుదొ ర, సుబ్రహ్మణ్యం, గంగాధర్, పావని, సుబ్ర హ్మణ్యం, విశ్వనాథం, సతీష్‌బాబు, మల్లేశ్వరి, ఆడిటర్‌గా ఎమ్.రత్నంలు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. నూతన కమిటీ సభ్యులను జిల్లా కమిటీ సభ్యులు అభినందించారు.

ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి



కోటనందూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఎం ప్రతినిధులు

కోటనందూరు: స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విష యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ మండల శాఖ డిమాండ్ చేసింది. విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ శుక్రవారం స్థానిక తహ సీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసింది. ఈ సందర్భంగా సీపీఎం ప్రతినిధి షేక్ పద్మ మాట్లాడుతూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వ్యవసాయ మీటర్లకు స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తే గగ్గోలు పెట్టిన కూటమి నాయకులు అధి కారంలోకి వచ్చిన తరువాత అదే పని కొనసా గిస్తున్నారని మండి పడ్డారు. తొలుత ప్రభుత్వ కార్యాలయాకు ఏర్పాటు ముసుగులో చిన్న, మధ్య తరగతి వ్యాపారులతో పాటు గృహ విని యోగదారుల నడ్డి విరిసే కుట్ర చేస్తోందని ఆరో పించారు. ఆ మేరకు తహసీల్దార్ టి.సుభాష్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిర్ణయా న్ని విరమించుకోకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఇళ్లు కూల్చేస్తున్నారు.. ఆదుకోండి

శంఖవరం: ఇళ్లు కట్టుకొని ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ ఇళ్లను ఖాళీ చేయమని ఇరు పార్టీల నాయకులు తమపై ఒత్తిడి తెస్తున్నారని పెదమల్లాపురం గ్రామానికి చెందిన గిరిజనులు స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లు ఖాళీ చేయకపోతే పొక్లెయి న్‌తో కూల్చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇళ్లు ఖాళీ చేయించకుండా చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

సరస్వతీమాతకు పూజలు

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య యూనివర్సి టీలో నాలుగో రోజులుగా జరుగుతున్న సహస్ర చండీ యాగంలో భాగంగా సరస్వతీదేవికి శుక్ర వారం విశేష అభిషేకాలు నిర్వహించారు. సువాసి నులచే పూజలు, బాలపూజ (బాలాత్రిపుర సుం దరీ దేవి), చతుర్వేద పారాయణ పురస్సర, రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను వేదపండితులు జరిపించారు. విద్యార్థులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి శిక్ష

జగ్గంపేట: స్థానిక పోలీసు సర్కిల్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారిని శుక్రవారం పెద్దాపురం కోర్టుకు హాజరుపరచగా న్యాయస్థానం పలువురికి జరిమానా, శిక్ష విధిం చింది. జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. మద్యసేవించి పట్టుబడిన ముగ్గురికి రూ.10వేలు చొప్పున, పబ్లిక్‌గా మద్యం సేవించిన ముగ్గురికి రూ.600 చొప్పున జరిమానా విధించించారు. అలాగే ఒక రికి మూడు రోజులు జైలు, మరొకరికి ఒక రోజు జైలు శిక్ష విధించినట్టు వివరించారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

జగ్గంపేట: గ్రామంలోని గోకవరం రోడ్డులో శుక్రువారం రాత్రి మోటారుసైకిల్‌పై వెళు తున్న వ్యక్తిని వెనుక నుంచి లారీ ఢీకొనడంతో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం... జగ్గంపేట సెంటర్‌లో స్వీట్ స్టాల్ నిర్వహిస్తున్న బోడసాని వెంకట రామస్వామి(35) వ్యాపారం ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళు తుండగా వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో రామస్వామికి తీవ్రగాయాల య్యాయి. స్థానికుల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు.

ఆహ్లాదం.. హరిత వనం

- హరిత వికాస్ ఫౌండేషన్ భాగస్వామ్యం
- జీఎన్‌టీ రోడ్డులో మొక్కల పెంపకం
- ప్రజలను ఆకర్షిస్తున్న పచ్చదనం

తుని: ఎన్నో ఏళ్లుగా నానుతున్న హరిత ప్రాజెక్టు ఎట్టకేలకు కార్యరూపం దాల్చి, అందమైన మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు, ఫౌండేషన్లు, డెక్కన్ కెమికల్స్ సంస్థలు భాగస్వాములయ్యారు. పురపాలక సం ఘం పరిధిలోని 30 వార్డుల్లో నీడ, పూలు, ఫలాలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలను పెంచాలని హరిత వికాస్ ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకు న్నారు. ఇందులో భాగంగా రెండేళ్ల వ్యవధిలో 17 వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్ణయిం చారు. ఇప్పటికే 15 వేల మొక్కలను నాటారు. ఇం దుకు అవసరమైన మొక్కలను ఉత్పత్తి చేసేందుకు బొద్దవరం, ఎస్.సూరవరంలో సోషల్ ఫారెస్టు ఆధ్వర్యంలో నర్సరీలు ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి మొక్కలను తీసుకువచ్చి ప్రాజెక్టులో పొందు పరిచిన ప్రాంతాల్లో వేయడంతో పాటు, సస్యరక్షణ బాధ్యతను తీసుకున్నారు.

కాలుష్యానికి చెక్

పురపాలక సంఘం పరిధిలో గడిచిన ప్రభుత్వాల హయాంలో రూ.లక్షలు వెచ్చించి మొక్కలను నాటారు. తర్వాత వాటి రక్షణ పట్టించుకోలేదు. ఇం దుకు భిన్నంగా ఈసారి హరిత వికాస్ ఫౌండేషన్‌తో మున్సిపాలిటీ ఇప్పందం చేసుకుంది. మొక్కలు ఎం పిక, నాటడం, సస్యరక్షణ వరకు బాధ్యతలను అప్ప గించారు. ఇందుకు అవసరమైన వ్యయాన్ని పురపా లక సంఘం ద్వారా కల్పిస్తారు. పట్టణంలోని వీధులు, పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్ర మలు, ఆసుపత్రులు, గృహాలు తదితర ప్రాంతాల్లో



తుని జీఎన్‌టీ రోడ్డు సెంట్రల్ డివైడర్‌లో వేసిన మొక్కలు

మొక్కలను వేసి పెంచుతారు. తుని జీఎన్‌టీ రోడ్డులో 2.50 కిలోమీటర్ల మేర మొక్కల పెంపకానికి డెక్కన్ కెమికల్స్ కంపెనీ నిధులు సమకూర్చింది. నిర్వహణ బాధ్యతను ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు.

నాటుతున్న మొక్కలు ఇవే..

నీడనిచ్చే రకాల్లో పొన్న, రావి, బొగడ, కదంబ, బాదం, గానుగ, వేప, తెల్లమద్ది, నెమలి,మేడి, జమ్మి, నేరేడు, ఇరుగుడు, మోదుగ, చంద్ర అం కుడు, మారేడు, జువ్వి, తురక వేప, కోనాకార్పస్, స్వేతోడియా రకాలు ఉన్నాయి. పూలనిచ్చే రకాల్లో సంపెంగ, సింహాచలం సంపెంగ, పారిజాతం, దేవ కాంచన, రేల, నంది వర్ధనం, గన్నేరు, కాడమల్లే రకాలున్నాయి. పండ్లు ఇచ్చే రకాల్లో సీతాఫలం, జామ, నేరేడు, రామఫలం, సగాన్(ఇండియన్ చెర్రీ), దానిమ్మ, వెలగ, ఉసరి ఉన్నాయి. వీటిని ఆయా ప్రాంతాలకు అనుగుణంగా వేస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దాలి నాయుడు తెలిపారు.

గ్రీన్ తుని ప్రాజెక్టు వివరాలు

తుని మున్సిపాలిటీ విస్తీర్ణం:	7.02 కి.మీ.
జనాభా:	53,506
వార్డులు:	30
హౌస్ హోల్డర్లు:	14,233
ఇతరులు:	1,386
వీధుల సంఖ్య:	280
పాఠశాలలు, కళాశాలలు:	52
మొత్తం విద్యార్థులు :	12,825
మొత్తం మొక్కల సంఖ్య:	17,000

రెండేళ్ల యాక్షన్ ప్లాన్

సంవత్సరం	మొక్కల సంఖ్య
2022	10,000
2023	7,000
మొత్తం	17,000

ఇది మంచి ప్రాజెక్టు



పట్టణాన్ని గ్రీన్ సిటీగా మార్చడానికి హరిత వికాస్ ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకున్నాం. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆదేశాల మేరకు రెండేళ్లలో 17 వేల మొక్కలను పట్టణంలో నాటుతాం. మొక్కలు నాటిన నుంచి ఎదిగే వరకు ప్రత్యేక రక్షణ చర్యలు తీసు కుంటాం. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే తుని పట్టణం గ్రీన్ సిటీగా మారుతుంది. మొక్కల నిర్వహణ బాధ్యతను డెక్కన్ కెమికల్స్ యాజమాన్యం తీసుకుంది.

– వెంకట్రావు, కమిషనర్, తుని మున్సిపాలిటీ

కాలుష్య నియంత్రణ



కాలుష్యం నుంచి రక్షణ పొందటానికి మొక్కల పెంపకం ఒక్కటే మార్గం. విరివిగా మొక్కల పెం పకం చేపట్టి, వాటి సంరక్షణ బాధ్యతను ఫౌండే షన్ తీసుకుంటుంది. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, వలంటరీ ఆర్గనైజే షన్, ఇతర సంస్థలను భాగస్వాములను చేస్తున్నాం.

– పి.దాలినాయుడు, వ్యవస్థాపకుడు, హరిత వికాస్ ఫౌండేషన్

గోకవరం దేవీచౌక్‌లో ఏలూరు రేంజి ఐజీ పూజలు



ఏలూరు రేంజి ఐజీకి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గోకవరం: స్థానిక దేవీచౌక్ ఆలయంలో శుక్రవారం ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోకవరం పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీ చేసేందుకు వచ్చిన ఆయన తొలుత దేవీచౌక్ ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికిం ది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలు వాతో ఆయన సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్, కోరుకొండ సీఐ సత్యకిశోర్, ఆలయ కమిటీ సభ్యులు వరసాల ప్రసాద్, ఇనకోటి పెద్దులు, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్నదొర, మామిడి అయ్యప్ప, ఆచంట రాజు, అర్చకుడు డాక్టర్ వల్లూరి జగన్నాథశర్మ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

జగ్గంపేట: కాట్రావులపల్లి గ్రామంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు జరిగిం ది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పతాం జలి ఫుడ్స్ డీజీఎం ప్రకాష్ మాట్లాడుతూ ఆయి ల్‌పామ్ సాగు వల్ల రైతులు అధిక లాభాలు ఆర్జించ వచ్చని తెలిపారు. హార్టికల్చర్ ఆఫీసర్ లావణ్య, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వివరించారు. ఈ కార్యక్రమం లో రైతులు, పతాంజలి ఫుడ్స్ అధికారులు, ఉద్యా నశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథక కార్మికుల ధర్నా



ప్రత్తిపాడు ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

ప్రత్తిపాడు: కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కార్మికులు శుక్రవారం ప్రత్తిపాడు మం డల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏళ్ల తరబడి పని చేస్తున్న కార్మికు లకు కనీస వేతనాలు చెల్లించడం లేదని, విద్యార్థు లకు వేడి వేడిగా వండి పెడుతున్నా సరిపడు బిల్లులు విడుదల చేయడం లేదని, రెండు నెలలుగా బిల్లులు మంజూరు కాక తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనకు నాయ కత్వం వహించిన సీఐటీయూ ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులపై రాజకీయ వేధింపులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈపథకం కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఏడాదికి రెండు జతల యూనిఫారం, మట్టి ఖర్చులు తక్షణం మం జూరు చేయాలన్నారు. కార్మికులు సమస్యల పరి ష్కారం కోరుతూ ఈనెల 22న జరిగే చలో కలెక్టరే ట్‌ను విజయవంతం చేయాలని రొంగల ఈశ్వర రావు కోరారు. ధర్నా అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యాశాఖాధికారి వి.రాజబాబుకు అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం అధ్య క్షురాలు సీహెచ్ వరలక్ష్మి, అనంతలక్ష్మి, సింగార లక్ష్మి, నాగలక్ష్మి, అర్జామణి, సుబ్బలక్ష్మి, సత్యవతి, బేబీ, కాంతం తదతరులు పాల్గొన్నారు.

ముగిసిన వీధి నాటకాలు

ప్రత్తిపాడు రూరల్: ధర్మవరం గ్రామంలో 88వ గౌరీ శంకరుల ఉత్సవాలు సోమవారం వైభవంగా ముగి శాయి. ఆఖరి రోజు కత్తిపోటు వేషం వీధి నాటకాన్ని స్థానిక కళాకారులు ప్రదర్శించారు. గౌరీదేవి ఆచూకీ కోసం శివుడు కత్తిపోటు వేషం వేసుకొను గ్రామం లో సంచరించడం అనే ఇతివృత్తంతో ఈ నాటక ప్రదర్శనలు ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో సాంబశివుడిని ఊరేగించారు. గ్రామంలోని కళాకారులు వివిధ పాత్రల్లో అభినయించారు. దీం తో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకొంది. గ్రామస్తులు ఈ ఊరేగింపును ఆసక్తిగా తిలకిం చారు. కత్తిపోటు వేషం నాటకంలో బందిపోటు లుగా బందిపోట్లు ఈపి రామకృష్ణ, మేడిబోయిన



కత్తిపోటు వేషం వీధి నాటకాన్ని ప్రదర్శిస్తున్న స్థానిక కళాకారులు

సూరిబాబు, రాజులుగా మొరుకుర్తి శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్, భార్యలుగా పక్కుర్తి పుష్ప, రాచపల్లి సత్తి బాబు, అమేనుగా బర్ల అప్పన్న నటించి మెప్పిం చారు. రాయి సుబ్బారావు, దాడి శ్రీను మేకప్, దుస్తువులను సమకూర్చారు. ఈ నాటక ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

రామేశంపేటలో పిల్లర్ బ్రిడ్జ్ నిర్మించండి

- ఆర్డీఓకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



డీపీటీకి వినతి పత్రం అందజేస్తున్న రామేశంపేట వాసులు

గండేపల్లి: సూరంపాలెం పరిధిలోని రామేశంపేట సెం టర్‌లో పిల్లర్ బ్రిడ్జ్ నిర్మించాలని స్థానికులు పెద్దా పురం ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. రాజానగరం నుంచి సామర్లకోట వరకూ ఉన్న ఏడీబీ రోడ్డు విస్తీర్ణంలో భాగంగా రోడ్డు పనులు జరుగుతున్నాయని, అధికారులు గోడలతో కూడిన బ్రిడ్జ్‌ను నిర్మించే ప్రయత్నంలో ఉన్నారని స్థానికులు గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు గింజా ల దుర్గ ప్రసాద్, ఉప్పుల నారాయణరావు, సుబ్బా రావు, బొద్దాడి నాగబాబు, గుబ్బాని స్వామి, గుంపా ని రమణ, ఇసరపు గణేష్ తదితరులు చెబుతున్నారు. గతంలో పలు మార్లు రోడ్డు నిర్మాణం చేపడుతున్న అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంలే దన్నారు. పంచాయతీ తీర్మానంతో ఆర్డీఓ కార్యాల యంలో వినతిపత్రం అందజేసినట్టు తెలియజేశారు.

నారాయణస్వామికి అభినందనలు

ఏలేశ్వరం: తూర్పుకాపు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన మున్సిపల్ కౌన్సిలర్ మూది నారా యణస్వామిని శుక్రవారం పలువురు అభినందిం చారు. నారాయణస్వామి రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

కిర్లంపూడి: మండలంలోని కిర్లంపూడి, వీరవరం, గెద్దనాపల్లి గ్రామాల్లోని గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండల పరిధి వీరవరం గ్రంథాలయా ధికారి వి.వెంకటేశ్వరావు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన పాఠకులను ఆకట్టుకుంది. స్థానిక పాఠశా లల నుంచి వచ్చిన విద్యార్థులు కథల పుస్తకాలను చదివి ఆనందించారు. పాఠకులు చారిత్రక పుస్తకా లను చదివేందుకు మక్కువ కనబరిచారు.

ఏలేశ్వరంలో..

ఏలేశ్వరం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు శుక్రవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరి యన్ కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పుస్తకపఠనం తప్పనిసరిగా చేయాలన్నారు. పుస్తకపఠనం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో పుస్తక ప్రదర్శన చేస్తున్న పాఠకులు

ఫార్మసీ కళాశాలలో కేర్-2024 జాతీయ సదస్సు

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య యూనివర్సి టీలోని ఫార్మసీ కళాశాలలో కేర్-2024 జాతీయ సదస్సును శుక్రవారం ప్రారంభించినట్టు యూనివ ర్సిటీ ఛాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమానికి మొదటి రోజు ముఖ్య అతిథిగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ మొంటు ఎం.పటేల్, వర్చు వల్‌గా విద్యార్థులను ఉద్దేశించి కాన్ఫరెన్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా సీనియర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్, సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అనిల్ నీల్ కాంత్ పాల్గొని మాట్లా డుతూ గైక్వాడ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది ఆవిష్కరణలను కనుగొనడంలో, వాటిని అభివృద్ధి చేయడానికి, కొత్త పద్ధతులను ఫార్మసీకి వర్తించడం లోను, భవిష్యత్తును ఊహించడంలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఎస్.కవి మణి, ఫార్మసీ ప్రిన్సిపాల్ కె.రవిశంకర్, డి.సతీష్‌కు మార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు

భక్తిశ్రద్ధలతో కార్తిక పౌర్ణమి పూజలు

- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, జ్వాలా తోరణం

తుని: పవిత్ర కార్తికమాసం పౌర్ణమి వ్రతాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసం ఉన్న భక్తులు శివ, పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పిండి వంటలు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. పట్టణంలో ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు. కార్తిక దీపం వెలగించి అందరూ సంతోషంగా ఉండాలని ఆకాక్షించారు.

కిర్లంపూడి మండలంలో

కిర్లంపూడి: మండలంలో శివాలయాలు భక్తులతో కిట కిటలాడాయి. ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో ఉప వాసం ఉండి, సాయంత్రం స్థానిక చెరువుల వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. రకరకాల పిండి వం టలు, పండ్ల, తోరణాలతో పూజ గదులను అలంకరిం చారు. ఇరుగుపొరుగు, బంధువులతో శివ పార్వతుల చరిత్ర కథగా విని తరించారు. కిర్లంపూడి ఉమావైద్య నాథేశ్వరస్వామి, భూపాలపట్నం పంచాయతన రామ లింగేశ్వర స్వామి వారి పురాతన ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉమావైద్యనాథేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన జ్వాలా తోరణం దర్శిం చేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

ప్రత్తిపాడు మండలంలో..

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని రాచపల్లి అరుణాచ లేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లక్ష బిల్లార్చన, జ్వాలా తోరణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆలయ కమిటీ వైభోపేతంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి అమ్మవార్లన దర్శించు కున్నారు. ఆలయ ఆవరణలో సంప్రదాయ బద్ధంగా నూలును వెలిగించి జ్వాలాతోరణ మహోత్సవాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడు కలు భక్తులను కనువిందు చేశాయి. ఈ వేడుకల్లో శ్రీర మణా సేవాశ్రమ పీఠాధిపతి స్వామి రామానంద, సత్యంగ సభ్యులు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. అలాగే రాచపల్లిలోని అపీతకుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి ఆలయం, ఒమ్మంగి ఉమా రామలింగేశ్వరస్వామి, శాంతి ఆశ్రమం విశ్వనాథుని ఆలయం, గజ్జనపూడి రామలింగేశ్వరస్వామి, ధర్మ వరం కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాలకు పరిసర గ్రామాల భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి స్వామివారి దర్శించుకొని పూజలు చేశారు. దారపల్లి, ఎరకంపా లెం, తోటపల్లి జలపాతాలకు భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు.

శివనామ స్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

తుని రూరల్: మండలంలో శైవ క్షేత్రాలు భక్తుల శివ నామ స్మరణతో మార్మోగాయి. శుక్రవారం తెల్లవారు జాము నుంచి భక్తులు పుణ్యస్నానాలు అచరించి ఆలయాలకు చేరుకుని శివపార్వతిలను దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తేటగుంట, టి.తిమ్మాపురం, హంసవరం ఆలయాన్ని భక్తులు సామూహిక పూజలు చేశారు. అర్చకులచే శివలిం గాలకు అభిషేకాలు నిర్వహించారు. కుమ్మరిలోవ తపోవనం ఆశ్రమంలో పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి ఆధ్వర్యంలో వేదపండితులు, విద్యార్థులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

కిటకిటలాడిన ఆలయాలు

తొండంగి: మండలంలోని శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తొండంగి రామలింగేశ్వరాలయం, ఒంటిమామిడి విశ్వేశ్వరాలయం, పైడికొండ, అద్దరిపే ట, పంపాదిపేట, ఎ.కొత్తపల్లి, బెండపూడి, పి.ఇ.చిన్నాయపాలెం, శృంగవృక్షం శివాలయాల్లో తెల్ల వారు జాము నుంచి భక్తులు పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయాల్లో కార్తిక దీపాలకరణం చేశారు.

ఏలేశ్వరంలో..

ఏలేశ్వరం: కార్తికపౌర్ణమి పూజలు నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపాలు వెలిగిం చారు. అనంతరం ఇళ్ల వద్ద కేదారీశ్వరుడికి ప్రత్యేకపూ జలు చేసి చంద్రునికి పూజలు చేశారు. ఏలేశ్వరం శివా లయంలో అర్చకులు శేఖర్, మహేష్ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. ఏలేశ్వరం శివాలయంలో పాలాడ కుటుంబీకుల ఆధ్వర్యంలో జ్వాలా తోరణం నిర్వహించారు. అనంతరం శివాలయంలో స్వామిఅ మ్మవార్ల కల్యాణం వైభవంగా చేశారు. అలాగే లింగం పర్తి, సిరిపురం శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

రౌతులపూడి: మండలంలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు కేదారేశ్వరస్వామి నోమును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే ములగపూడి రామగిరి కొండపై వెలసిన సీతాకోదండరామస్వామి వారుల గిరిప్రదిక్షణ శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. కొండచుట్టూ సుమారు రెండు కిలోమీటర్లు భక్తులంతా కాలినడకన శ్రీరామనామ జపం చేస్తూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం కొండపై వెలసిన స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం కొండ దిగువన ఉన్న పెద చెరువుగా పిలువబడే వేములమ్మతల్లి సరోవరంలో స్వామివా ర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పపై ఉంచి ఊరో గించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అయ్య ప్ప దీక్షాదారులు, భక్తులు పాల్గొన్నారు.




తేటగుంట శివాలయంలో సామూహిక పూజలు చేస్తున్న భక్తులు



ఒమ్మంగి ఉమారామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు



ఏలేశ్వరం శివాలయంలో శివలింగం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



ఒంటిమామిడిలో విశ్వేశ్వరునికి పూజలు చేస్తున్న అర్చకుడు

పంపా నదికి ఘనంగా పంచ హారతి

- పున్నమి చంద్రుని సాక్షిగా..
- తొలిపావంచా వద్ద వైభవంగా జ్వాలాతోరణం

అన్నవరం: కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి పంపా నదికి పండితులు పంచ హారతులిచ్చారు. సాయంత్రం ఆరు గంటలకు సత్య దేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారిని ఊరేగింపుగా పంపా తీరానికి తీసుకువచ్చి తెప్పో త్సవ పంటులోని ప్రత్యేక సింహాసనంపై ఉంచారు. పండితులు స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పంపా నదికి పసుపు, కుం కుమ, చీర, సారె సమర్పించారు. తర్వాత ఐదుగురు అర్చకస్వాములు పంపా నది ఒడ్డున నదికి అభిము ఖంగా నిలబడి మంత్రోచ్ఛారణ మధ్య పంచహా రతులు సమర్పించారు. ఏక హారతి, నేత్ర, బిల్వ, సర్ప, పంచ, కుండ, నక్షత్రహారతులు సమర్పించా రు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ కె.రామచంద్రమోహన్ లోవ దేవస్థానం ఈఓ విశ్వ నాథరాజు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



తొలిపావంచా వద్ద జ్వాలాతోరణం

వైభవంగా జ్వాలాతోరణం

అన్నవరం కొండ తొలిపావంచా వద్ద సత్యదే వుడు, అమ్మవారికి జ్వాలాతోరణం వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తొలిపావం చా వద్ద రోడ్డుకు అడ్డుగా కట్టిన గడ్డితో చేసిన తోర ణానికి జ్వాల అంటించారు. ఆ జ్వాల మండుతుం డగా దాని కింద నుంచి సత్యదేవుడు, అమ్మవారిని పల్లకీ మీద మూడుసార్లు ప్రదక్షిణ చేయించారు. అనంతరం భక్తులు ఆ బూడిదను నుదిటిన ధరిం చారు. గడ్డిని తమ వెంట ఇళ్లకు తీసుకువెళ్లారు.



పంపా నదికి పంచ హారతులు సమర్పిస్తున్న పండితులు



కార్యక్రమాన్ని తిలకిస్తున్న దేవస్థానం చైర్మన్ రోహిత్, ఈఓ రామచంద్రమోహన్ తదితరులు